# సూర్య
17 వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 07, ఫిబ్రవరి 2024 పేజీలు - 8


# గోల్డ్ మెడల్ సాధించిన పెండెం ఆకర్ష్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ః తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం అకర్ష్ జనవరి నెల 28, 29 తేదీల్లో గోవాలో జరిగిన నేషనల్ టైక్వాండో పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించడంతో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జెండగే అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవాలో జరిగిన జాతీయ టైక్వాండో లో గోల్డ్ మెడల్, అండర్ 20 లో వాలీబాల్ లో గోల్డ్ మెడల్, బాక్సింగ్ లో గోల్డ్ మెడల్, మూడు విభాగాల్లో గోల్డ్ మెడల్స్ సాదించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యతో క్రీడల్లో కూడా మంచి నైపుణ్యం ఉండాలని,

మిగతా 2లో

### ఈ నెల 13న నల్లగొండలో.....

## కేసీఆర్ భారీ బహిరంగ సభ....!

### ప్రభుత్వాల ప్రమాదకర దోరణిని ఎండగట్టేందుకే సభ

### రైతు ప్రయోజనాలు ఫణంగా పెడుతున్న ప్రభుత్వాలు

### నల్లగొండ నుంచే మరో ప్రజా ఉద్యమం

**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి తెలంగాణ రైతాంగ ప్రయాజనాలకు నష్టం వాటిల్లేలా ఉన్నాయని మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 13న మధ్యాహ్నం 2 గంటలకు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. కృష్ణా ప్రాజెక్టులను కెఆర్ఎంబి కి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూనే కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడేందుకు ఉద్యమించాలని మంగళవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో కేసీఆర్ ఆధ్వర్యంలో కృష్ణా బేసిన్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన ఉన్నత సమావేశంలో కేసీఆర్ పేర్కొన్నట్లు సమాచారం. కృష్ణా నది జాలలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం ఎంత కాడికైనా పోరాడుతామని స్పష్టం చేసినట్లు సమాచారం. నాడు ఉద్యమం నడిపించి తెలంగాణను సాధించి తెలంగాణ హక్కులను కాపాడుకున్న స్పూర్తితోనే నేడు మరో ప్రజా ఉద్యమాన్ని నిర్మించి హక్కులకు భంగం వాటిల్లకుండా చూసుకునే బాధ్యత బిఆర్ఎస్ కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమ కారులదే అని కేసీఆర్ పేర్కొన్నట్లు తెలిసింది. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సాగునీరు-తాగునీటి హక్కుల కోసం పోరాడడమే కాకుండా

మిగతా 2లో

## ఆయన వారానికి ఒక్కరోజు.....

### ఏవో రోజు మధ్యాహ్నమే....

### ఇద్దరి తీరుతో ధ్రువీకరణ పత్రముల జారీలో ఆలస్యం...

### వాహనదారుల ఇక్కట్లను పట్టించుకునే వారే లేరు....?

సూర్యాపేట (చివ్వెంల), మేజర్‌న్యూస్ : ఎన్నో చారిత్రక ఉద్యమాలకు నిలయం సూర్యాపేట. అలాంటి సూర్యాపేట జిల్లా కేంద్రంగా మారడంతో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఇక్కడ ఏర్పాటు అయిన విషయం విధితమే. రవాణా రంగానికి ప్రధానమైనది వాహనాలు, ఆ వాహనాలకు అవసరమైన రిజిస్ట్రేషన్లు ఇతరుల పేరుపై బదిలీలు జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో అధికారుల నుంచి ఉద్యోగుల తీరుతో వివిధ రకాల పనుల కోసం వచ్చిన వారు ఇక్కట్ల పాలు కాక తప్పని పరిస్థితి ఇక్కడ నెలకొని ఉన్నది. జిల్లా కార్యాలయంలో పనిచేసే అధికారి వారం పది రోజులకు ఒకమారు వచ్చి ఫైళ్ల పై సంతకాలు చేయడం తన పని అయిపోయిందని చేతులు దులుపుకొని పోవడం ఆయనకు గత కొన్ని మాసాలుగా పరిపాటిగా మారిపోయింది. తల్లి చేలో చేస్తే పిల్ల గట్టునమేస్తుందా అన్న సామెత గుర్తొచ్చే విధంగా ఇక్కడ అబ్బీ స్టేషన్ అధికారిగా పనిచేసే వ్యక్తి కూడా భోజన విరామం అనంతరం రాయడమే ఆయన విధిగా భావిస్తున్నట్లు అక్కడ పరిస్థితులు చూస్తే అర్థం కాక తప్పదు. కార్యాలయ ప్రధాన అధికారి పది రోజులకు వారానికి ఒకసారి రావడం, దీనిని సాకుగా తీసుకున్న సదరు ఎప్పుడు వస్తారో రారో ఎవరికి తెలియదు. ఈ పరిస్థితుల మధ్య ఒకేరోజు పూర్తి కావాల్సిన పనులు ఎన్నో రోజుల తరబడి పది కాపులు కాయాల్సిన పరిస్థితికి సూర్యాపేట జిల్లా



రవాణా కేంద్ర బిందువుగా మారింది అనడంలో అతిశయోక్తి లేదు. ఈ పరిస్థితిని నివారించేందుకు జిల్లా కలెక్టర్‌తో సహా ఉన్నతాధికారులు ప్రజలకు వాహన క్రయవిక్రయాలు ఎన్ఓసీల జారీలో ఎదురవుతున్న ఇబ్బందుల నుంచి కాపాడే ప్రయత్నం చేయాలనికోరుతున్నారు. అధికారులు స్పందిస్తే ప్రజలకు మేలు చేసిన వారు అవుతారు స్పందించని పక్షంలో అధికారుల పక్షపాతిగా మిగిలిపోయే ప్రమాదం ఉంది ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

## అడుగడుగునా నిఘా కళ్లతో పర్యవేక్షణ

### సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్స్టాగ్రాం లాంటి వాటి వల్ల జాగ్రత్త



### మహిళలను వేదిస్తే కఠిన చర్యలే తప్పవు

### జనవరి నెలలో మొత్తం 23 ఫిర్యాదులకు 12 కేసులు నమోదు

### మహిళా రక్షణలో షి టీమ్ బృందాలు

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్లగొండ, మేజర్‌న్యూస్ ః నల్లగొండ జిల్లా షీ టీమ్ బృందాలు మహిళా రక్షణలో ముందుంటూ ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే రక్షణ కల్పిస్తుందని, మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపార. జిల్లా పరిధిలో జనవరి నెలలో మొత్తం 23 ఫిర్యాదులు రాగా వాటి విచారణ అనంతరం 12 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో షి టీమ్ బృందాలు జిల్లా వ్యాప్తంగా జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ ఇలా ప్రతి చోటా డేగ కళ్లతో పర్యవేక్షణ చేస్తూ లైంగికంగా వేధింపులు, ఈవ్ టీజింగ్ మొదలు ప్రతి అంశంలో మహిళలకు ధైర్యాన్ని కల్పిస్తూ నిరంతరం ముందుకు సాగుతూ మన్ననలు అందుకుంటున్నాయి. నల్లగొండ షీ టీమ్స్ బృందాలు.... రక్షణ కల్పించే విషయంలోనే కాదు మహిళలు నేరుగా పోలీస్ స్టేషన్లకు రావాల్సిన అవసరం లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ డయల్ 100 ద్వారా, పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ ఆర్ కోడ్ స్కానింగా పద్ధతిలో, వాట్స్ అప్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా ఫిర్యాదు చేసే అవకాశాన్ని మహిళలకు కల్పించి నిరంతరం షీ టీమ్స్ వారి వెన్నంటి నిలిచేటా ముందుకు సాగుతున్నాయి అన్నారు. జనవరి నెలలో కొన్ని కేసల వివరాలు 1)ఒక అమ్మాయికి షేర్ చాట్ ద్వారా పరిచయం అయిన వ్యక్తి మొదట మంచిగా మాట్లాడి నమ్మించి ఆమె ఫోటోలు తీసుకొని తరువాత నా దగ్గరికి రమ్మని ఇబ్బంది పెట్టుచూ వేధిస్తుండగా షీ టీమ్ కి ఫిర్యాదు ఇచ్చినారు. ఈ ఫిర్యాదు విషయంలో షీ టీమ్ పోలీసులు ఆ వ్యక్తిని గుర్తించి పట్టుకొని వచ్చి కౌన్సింలింగ్ చేసి, మళ్లీ ఆ అమ్మాయి జోలికి వెళ్లకుండా చేసి ఫోటోలు పూర్తిగా డిలీట్ చేయించి అతని పై కేసు పెట్టడము జరిగినది. 2) ఫిర్యాదు యొక్క కూతురు వెంబడి ఒక అబ్బాయి వెంటపడి ప్రేమించమని ఇబ్బంది పెట్టుచుండగా వాళ్ళు చెప్పిన కూడా వినకుండా అదే విధంగా వేధిస్తుండగా వాళ్ళు వేరే స్కూల్ కూడా ఛేంజ్ చేయగా, అతను అక్కడికి కూడా వెళ్ళి వేధిస్తుండగా అతని బాధ భరించలేక తట్టుకోలేక షీ టీమ్ కి వచ్చి ఫిర్యాదు ఇచ్చినారు. ఫిర్యాదును అట్టి అబ్బాయి మీద నిఘా పెట్టి పట్టుబడి చేసి అమ్మాయి జోలికి పోకండా కౌన్సిలింగ్ చేసి, అతని పై కేసు పెట్టనైనది. సామాజిక మాధ్యమాల పట్ల జాగ్రత్తా జిల్లా ఎస్పీ..... సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, ఇన్ స్టా గ్రామ్‌లలో

మిగతా 2లో

## పదిలో నూరు శాతం ఫలితాలు సాధించాలి

### ప్రత్యేక తరగతులు చేపట్టాలి

### అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



చివ్వెంల, మేజర్‌న్యూస్ః పది పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు 10 వతరగతి పరీక్షల నిర్వహణ పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని పాఠశాలలో మెరుగైన విద్యనిందిస్తున్నామని నూరు శాతం ఫలితాలు ఉండాలని సూచించారు. పరీక్షలు సీమీపిస్తున్న తరుణంలో ప్రత్యే తరగతులు చేపట్టాలని, కొన్ని సబ్జెక్టులలో వెనుకంజలో ఉన్న విద్యార్థులకు అర్థమయ్యే విధంగా

మిగతా 2లో

# నల్లగొండ జిల్లాకు వచ్చే అర్హత కెసిఆర్‌కు లేదు

## జిల్లా మైనార్టీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ రావుఫ్



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో జిల్లా మైనార్టీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఈనెల 13న కృష్ణా జలాలపై ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సభ ఏర్పాటు చేయడం సిగ్గుచేటని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో పది సంవత్సరాల పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని మూసి ప్రక్షాళన కానీ బునాది గాని కాలువ కాని ధర్మారెడ్డి పల్లి కాల్వ కానీ పిల్లాయిపల్లి కాలువ కానీ బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులను పూర్తి చేయకుండా రైతులకు పంటలకు సాగునీరు అందించకుండా ఈనెల 13న కృష్ణాజిల్లాలపై సభ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎంత అభివృద్ధి చేశారని చెప్పాలని అన్నారు అంతేకాకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నువ్వు చేసిన అవినీతి ప్రజలకు తెలుసని ప్రజలే త్వరలోనే మీకు తగిన బుద్ధి చెప్తారని అదేవిధంగా చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఆయన చేసిన అరాచకాలు ఎన్నో ఉన్నాయని మరొకసారి సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత ఆరోపణలు చేస్తే ప్రజలు తరిమి కొడతారని ఉస్మానియా యూనివర్సిటీలో స్టూడెంట్స్ ని అడ్డం పెట్టుకొని పార్టీలోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచి చెన్నూరు నియోజకవర్గంలో నీవు చేసిన అభివృద్ధి ఏమి లేదని నీ స్థాయి తగ్గట్టు మాట్లాడితే బాగుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి పై మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మీ నియోజకవర్గాలలో తిరగకుండా చేస్తారని అన్నారు. ఇంకొకసారి రేవంత్ రెడ్డి పై ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడితే తగిన బుద్ధి చెప్తామని వెంటనే సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగంగా క్షమాపణ చెప్పి నీవు మాట్లాడిన మాటలను వెనుకకు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# జిల్లా ఎస్సీ, ఎస్టీ, విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వంగూరి సునీల్ కుమార్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నేడు ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం జిల్లా కార్యాలయం నందు నల్గొండ మం డలం కొండారం గ్రామానికి చెం దిన వంగూరి సునీల్ కుమార్‌ని నల్గొండ జిల్లా ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సంఘ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ నియమించడం జరిగింది. వంగూరి సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల సమస్యలపై ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదలపై నా వంతుగా కృషి చేస్తానని నా ఎన్నిక కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంట్రాక్టు పనుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : విద్యుత్ శాఖలో చేపట్టే కాంట్రాక్ట్ పనులకు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని ఎస్సీ, ఎస్టీ ఎలక్ట్రికలస కాంట్రాక్టస్ట అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రుద్రాక్షి రవి డిమాండ్ చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఎస్ఇకి వినతిపత్రం అందజేశారు. జిల్లా సర్కిల్ పరిధిలో ఎస్సీ, ఎస్టీల కోసం కేటాయించిన జీవోలను అమలు చేయడంలో కిందిస్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధానకార్యదర్శి నామా రవిచంద్ర, సూరారపు పరమేష్, దాసరి నరేందర్, ప్రవీణ్, పాపకంటి సైదులు, వెంకన్న, లక్‌పతి నాయక్ పాల్గొన్నారు.

# దూదిపాల వేణుదరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

## చౌరస్తాలో కేక్ కట్ చేసి సన్మానం చేశారు







కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ కాంగ్రెస్ పిసిసి మెంబర్, కొండమల్లేపల్లి రైతు సహకార సంఘం చైర్మన్ దూదిపాల వేణుదర్ రెడ్డికి కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సంగం డైరెక్టర్లు, అభిమానులు తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండమల్లే పల్లి అంబేద్కర్ చౌరస్తాలో దూదిపాల వేణుదర్ రెడ్డి తన చేతుల మీదుగానే మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన పెండెం ఆకర్ష్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

భవిష్యత్తులో మరిన్ని గోల్డ్ మెడల్స్ సాధించి రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయం ఏవో జగన్, టీఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షుడ పెండెం శ్రీనివాస్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి ఎండి ఖదీర్, టీఎన్జీవో జిల్లా కోశాధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ భారీ బహిరంగ సభ....!

(మొదటిపేజీ తరువాయి)

'మా నీళ్లు మాకే' అనే ప్రజా నినాదంతో స్వయం పాలన ప్రారంభమైన అనతి కాలంలోనే నిజం చేసి చచూపించిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దే నని చెప్పారు. కెఆర్ఎంబి పేరుతో కృష్ణా నది ప్రాజెక్టు లపై తెలంగాణకు ఉన్న హక్కులను కైవసం చేసుకునేందుకే కేంద్రం వేసే ఎత్తు గడలను ఎప్పటికప్పుడు తిప్పి కొడుతూ కేంద్రం ఒత్తిళ్లను తట్టుకుంటూ పదేండ్ల పాటు బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేసి కాపాడిందన్న విషయాన్ని కేసీఆర్ వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యంతో సంతకాలు చేసి తీసుకున్న నిర్ణయం వల్ల భవిష్యత్తులో ప్రాజెక్టుల కట్టల మీదికి కూడా పోలేని పరిస్థితి దాపురించిందని అందుకే ప్రజా మద్దతుతో తిప్పి కొడదామన్నారు. దీంతో హైదరాబాద్, రంగారెడ్డి, నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల ప్రజలకు సాగు–తాగునీరు అందక కరువు కోరల్లో చిక్కుకునే ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రమాదకర మూర్ఖపు వైఖరిని తిప్పికొట్టి కృష్ణా జలాల ప్రాజె క్టులపై తెలంగాణకు రావలసిన వాటాను హక్కులను నూటికి నూరు శాతం కాపాడుకునేందుకు ఎంత దాక నైనా పోరాడాల్సిందేనని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్‌లు, రైతు సమితి అధ్యక్షులు, కార్యకర్తలకు మాజీ సిఎం కేసీఆర్ సూచించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఘోరంగా ఓడిపోవడానికి గల కారణాలను కూడా సమావేశంలో చర్చించిన ట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాలకు గాను ఒక్క సూర్యాపేట స్తానానికే పరిమితం కావడం జరిగింది. అదే విధంగా నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాలకు ప్రస్తుతం కాంగ్రెస్ శాసన సభ్యులు గెలుపొందారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాగైనా నల్లగొండ, భువనగిరి స్థానాలను బిఆర్ఎస్ గెలుపొందేందుకు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ప్రజల ను సిద్ద చేయాలన్నట్లు తెలుస్తోంది. త్వరలో నోటిఫికేషన్ వెలువడనున్న పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించేందుకు సిద్ద మవ్వాలని పిలుపునిచ్చారు.

# అడుగడుగునా నిఘా కళ్లతో పర్యవేక్షణ

(మొదటిపేజీ తరువాయి)



ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి వాటి ద్వారా పరిచయం పెంచుకోవడం, ఫోటోలు తీసుకొని మోసం చేస్తున్న కేసులు, వాట్సప్ ఫోటోలను స్క్రీన్ షాట్ తీసుకొని వాటిని మార్ఫింగ్ చేసి వాటిలే ఆ అమ్మాయికి పంపి బ్లాక్ మెయిల్ మెయిల్ చేస్తున్నారని, అందువ ల్ల మహిళలు, యువతులు, అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలని, సామాజిక మాధ్యమాలలో ఫోటోలు షేర్ చేసేటప్పుడు ఆలోచించి పోస్టు చేయాలని సూచించారు. అదే విధంగా పోస్ట్ చేసే ఫోటోలు ప్రైవసీలో ఉండేలా చూసుకోవాలని, సామాజిక మాధ్యమాలలో తెలియని ఫోన్ కాల్స్ వస్తే వాటిని ఎత్తవద్దని సూచించారు. మైనర్ బాలికలపై, మహిళలపై లైగింక వేధింపులు జరుగుతున్నా మీరు మొదటగా మాకు తెలియ పరిస్తే మీకు ఇబ్బంది లేకండా చూడగలము, మీరు చెప్పకుండా బయలపడుతూ ఉంటే సమస్య పరిష్కారము కాదు ఇంకా ఎక్కువగా అవుతుంది. కాబట్టి మీరు ఒక్క ఫోన్‌కాల్ చేసి చెప్పగలరు అని తెలిపారు. జనవరి నెలలో వచ్చిన ఫిర్యాదులు:23, పెట్టీ కేసెస్:12, అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్–33, కౌన్సిలింగ్:17, హాట్ స్పాట్స్ 127 విజిటింగ్ చేయనైనది అని తెలిపారు. మహిళా సమస్యలపై ఫిర్యాదు చేయడానికి సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు నల్లగొండ జిల్లా 8712670235, జిల్లా ఎస్పీ 8712670200, నల్లగొండ షీ టీమ్స్ ఇంచార్జి ఆర్. గోపి సిఐ ఆఫ్ పోలీస్ 8712596748, మిర్యాలగూడ ఇంచార్జి ఎస్ ఐ కోటేష్ 8096004465 నెంబర్లకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు.

# పదిలో నూరు శాతం ఫలితాలు సాధించాలి

(మొదటిపేజీ తరువాయి)

విద్యనిందించాలని సూచించారు. జిల్లా, మండలస్థాయి, విద్యా శాఖాదికారులు అన్ని పాఠశాలలు, వసతి గృహాలలో నిరంతరం తనిఖీలు చేపట్టి పర్యవేక్షణ చేయాలని సూచించారు. అదే విధంగ హైదరాబాద్ రోబోటిక్స్ అకాడమీ కింద జిల్లాలో ఎంపికైన 10 పాఠశాలల్లో కోదాడ లోని జెడ్‌పిహెచ్ఎస్ గర్ల్స్, సూర్యాపేట లోని జెడ్‌పిహెచ్ఎస్, జిహెచ్ఎస్ న్యూ జిజెఎం, జిహెచ్ఎస్, ఎంఎఎం, జిహెచ్ఎస్ హనుమనగర్, జిహెచ్ఎస్ నెం. 2, చివ్వెంల మండలంలోని జెడ్‌పిహెచ్ఎస్ కుడకుడ, జెడ్‌పిహెచ్ఎస్ చివ్వెంల, కేజివిబి చివేముల పాఠశాలలు ఉన్నాయని ఈ పాఠశాలల్లో విద్యార్థులకు రోబోటిక్స్ అకాడమీ ద్వారా నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఈఓ అశోక్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్ గౌడ్ రాజీనామా

నేరేడుచర్ల రూరల్ మేజర్‌న్యూస్ః నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి సహకారం సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్ గౌడ్ వ్యక్తిగత కారణాలతో చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. సహకార సంఘం వైస్ చైర్మన్ కు ఇన్చార్జి చైర్మన్ గా బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా సహకార అధికారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రభుత్వాలు మారుతున్న

# ఆడపిల్లల పై అఘాయిత్యాలు ఆగట్లేదు : ఏబీవీపీ



వలిగొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ మహిళా ఎస్సీ హాస్టల్లో 10వ తరగతి విద్యార్థినిలు భవ్యశ్రీ, వైష్ణవి ఆత్మహత్యల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని ఏబీవీపీ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ నోముల దీప్తి అన్నారు. ఈ సందర్భంగా దీప్తి మాట్లాడుతూ – భువనగిరిలో 10వ తరగతి విద్యార్థినిల ఆత్మహత్యల విషయంలో మన రాష్ట్ర ప్రభుత్వం తీరు విచారకరం. ఈ ఘటన జరిగి 2 రోజులు కావస్తున్న ప్రభుత్వం నుంచి సరియైన స్పందన కొరవడింది. ఆత్మ హత్య అంటూ చెప్తున్న హాస్టల్ వార్డెన్ శైలజ, హాస్టల్ బ్యూటర్ భువనేశ్వరి, బాలికల ఉన్నత పాఠశాల పీఈటి ప్రతిభ, ఆటో డ్రైవర్ ఆంజనేయులు, వంట మనిషి సుజాతల తీరుపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇరువురు విద్యార్థినిలు చనిపోయిన రెండు గంటల తర్వాత పోలీసు వారికి, మరో రెండు గంటల తర్వాత విద్యార్థినుల తల్లిదండ్రులకు హాస్టల్ సిబ్బంది సమాచారాన్ని చేరవేసిన తీరు చూస్తుంటే ఇది ఆత్మహత్య కాదు హత్య నన్న ఆరోపణలకు బలం చేకూరుస్తుంది. హాస్టల్ గదిలో ఆత్మహత్యకు పాల్పడితే విద్యార్థినుల ఒంటిపై గాయాలు ఎందుకు ఉన్నాయి అనే విషయాన్ని పరిగణలోకి తీసుకొని దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలి. నేటి ప్రభుత్వం కూడా ఈ విషయాలపై దృష్టి సారించి దర్యాప్తు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. "ఆడపిల్లల చదువు ఇంటికి వెలుగు"అంటూ చెప్పే మన తెలుగు రాష్ట్రాల్లో ఆడపిల్లల జీవితాలను చీకటి మయం చేస్తూ వారిపై హత్యలు, హత్యలను ఆత్మహత్యలు గా మార్చే తీరు అంతకంతకు పెరుగుతూ ఉన్న మన ప్రభుత్వాల తీరు మాత్రం పేపర్లకే పరిమితం అవుతుంది. వారికి ఓట్లు మీద వారి పదవులను కాపాడుకోవడంలో ఉన్న శ్రద్ధ చదువుకుంటున్న ఆడపిల్లల యొక్క జీవితాల రక్షణ మీద లేదేమో అన్నట్లుగా మన రాష్ట్ర ప్రభుత్వ తీరు ఉంది. పేద కుటుంబంలో పుట్టి మంచిగా చదువుకొని కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలనుకున్న ఇద్దరి ఆడపిల్లల యొక్క జీవితం 15 సంవత్సరాల లోనే ఆగిపోయి వారి కుటుంబాన్ని శోక సంద్రంలో ముంచి వేసింది. ప్రభుత్వ హాస్టల్స్ లో చదువుకునే పిల్లలకు మౌలిక సదుపాయాలతో పాటు ఆడపిల్లలకు రక్షణ కూడా లేనటువంటి పరిస్థితి మనం రాష్ట్రంలో కనిపిస్తా ఉంది. ఆడపిల్లలు ఇంట్లో ఉంటే చదువు ఆగిపోతుంది అదే హాస్టల్స్ లో ఉండి చదువుకోవాలి అనుకుంటే కొంత మంది హాస్టల్స్ సిబ్బంది ప్రవర్తన కారణం గా ప్రాణమే పోతుంది ఏమో అనే దానికి ఈ ఘటన దారి తీస్తుంది. రాత్రి సమయంలో ఆడపిల్లల హాస్టల్స్ లోకి అబ్బాయిలు రాకూడదనే విషయాన్ని మరిచి రాత్రి సమయంలో హాస్టల్స్‌కి వచ్చిన ఆటో డ్రైవర్ ఆంజనేయులు, తనకు సహకరించిన ఇతర సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఆటో డ్రైవర్లు ఈ హాస్టల్స్ లోకి రాత్రి సమయంలో వస్తున్నారని ఇదివరకే కంప్లైంట్ ఇచ్చిన దీనిపై ఎటువంటి స్పందన లేకుండా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం దీనికి నైతిక బాధ్యత వహించాలి. ఆడపిల్లల రక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేస్తున్నామని చెప్పినా వాటిని అమలుపరిచే విధానంలో మన ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేక దశా దిశా లేకుండా ఉన్నాయి అనేదానికి ఈ ఘటనను మనం ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఇప్పటికైనా ఆడపిల్లలపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన విధంగా చర్యలు తీసుకోవాలని, భవ్య శ్రీ, వైష్ణవి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని, ఈ ఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, దర్యాప్తును వేగవంతం చేస్తూ సమగ్ర విచారణ చేయాలని, రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టల్స్‌లో చదువుతున్న ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని అన్నారు.

# తిప్పర్తి మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ



నల్లగొండ/ తిప్పర్తి, మేజర్‌న్యూస్ : తిప్పర్తి మండలం లోని మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ పోతురాజు నరహరి తెలిపారు. పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు. ఆసక్తిగల విద్యార్థులు ఫిబ్రవరి 22వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని వారు సూచించారు.

# తూర్పుగూడెంలో దొంగల బీభత్సం

## ఒకే రోజు రాత్రి 7 ఇళ్లలో దొంగతనాలు





తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండల పరిధి లోని తూర్పుగూడెం గ్రామంలో సోమవారం రాత్రి దొంగలు ఏడు ఇళ్లలో జొరబడి దొంగతనానికి పాల్పడిన సంఘటన మం గళవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో స్థానిక సిఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టినారు. సంకినేని రామచంద్రరావు, జగ్గయ్య హజారి, గట్టు జగదాంబ, సంకినేని వెంకటేశ్వరరావు, లింగంపల్లి కలమ్మ, గుణగంటి కమలమ్మ ఏడుగురు ఇండ్లలో దొంగతనం జరిగినట్లు తెలిపినారు. వీరి నుండి సుమారుగా ఒక తులం బంగారం, 1 కేజీ 700 గ్రాముల వెండి, కొంత నగదును దొంగిలించినట్లు తెలిపినారు. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసుకొ ని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఏడుకొండలు తెలిపినారు.

# భువనగిరి అసెంబ్లీ ప్రబారీగా సాంబయ్య

## – జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి




నల్లగొండ టౌన్, మేజర్ న్యూస్ : బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతపాక సాంబయ్యని భువనగిరి అసెంబ్లీ ప్రబారిగా నియమి తులైన సందర్భంగా జిల్లా బిజెపి కార్యాల యంలో డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని అధికారంలోకి తీసుకొచ్చి తెలంగాణలో ఉన్న అన్ని పార్లమెంటు స్థానాలను బిజెపి కైవసం చేసుకునే విధంగా కార్యచరణను బిజెపి జాతీయ పార్టీ ముందుకు తీసుకుపోతూ తెలంగాణలో గల 119 నియోజకవర్గాలలో ప్రబారీలను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా భువనగిరి అసెంబ్లీ ప్రబారిగా పోతే పాక సాంబయ్యని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లాతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రభారీలుగా నియమికమైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అసెంబ్లీల వారిగా ప్రభరీలుగా నియమికమైన ప్రతి ఒక్కరు కూడా పార్టీ సంస్థగత నిర్మాణానికి కృషి చేస్తూ బిజెపిని బలమైన శక్తిగా ప్రజల్లోకి తీసుకుపోతూ ప్రజలతో మమేకమైతు నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకపోతే మరోసారి భారతదేశంలో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యే వరకు కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తూ ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు పోవాలని బిజెపి పార్టీ అత్యధిక పార్లమెంటు స్థానాలను తెలంగాణలో గెలుచుకునే విధంగా ప్రబారీలు కృషి చేయాల ని నిరంతరం కార్యకర్తలు నాయకులను సమన్వయం చేసుకుంటూ బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యు లు గోలి మధుసూదన్ రెడ్డి, బిజెపి జిల్లా మీడియా ఇన్చార్జ్ పెరిక, కొత్తపల్లి వెంకట్, చామకూరి మహేష్, ముత్యాల శంకర్ రెడ్డి కొత్తపల్లి ప్రమోద్, గడ్డం మహేష్, కొత్తపల్లి, నందిపాటి శ్రీకాంత్, వినోద్ శాంతి స్వరూప్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# 65 క్వింటాల బెల్లం, 10 కేజీల పట్టిక పట్టివేత

## రెండు వాహనాలు సీజ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో అక్రమంగా తరలిస్తున్న 65 కేజీల నల్ల బెల్లం, 10 కేజీల పట్టికను మంగళవారం స్వాధీనం చేసుకొని 2 వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ఐ సిహెచ్ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని బికుమల్ల గ్రామంలో ఏపీ-29 టిఏ 7759 నెంబర్ గల అశోక్ లైలాండ్ లారీలో బెల్లమును తరలిస్తూ సారాయి తయారీదారులకు ఎక్కువ ధరలకు విక్రయిస్తూ ఉండగా వారిని పట్టుకున్నట్లు తెలిపారు. అమ్మకం దారులు అయిన వంగరబోయిన లింగయ్య, గుండా శ్రీనివాస్, పాగల తిరుపతి, పాతులోతు రెడ్యా, పాతులోతు శ్రీకాంత్, పాతులోతు పంతుల్యలపై కేసు నమోదు చేసి,2 వాహనాలను చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# తాళం వేసి ఉన్న గుడిలో దొంగతనం



మునుగోడు, మేజర్‌న్యూస్ : తాళం వేసి ఉన్నగుడిలో దొంగతనం జరిగిన ఘటన మునుగోడు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి మునుగోడు గ్రామ శివారులో శ్రీ కనక దుర్గా గుడి తాళం పగలగొట్టి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గుడిలోకి ప్రవేశించి 1/2 గ్రా వెండి, షటగోపురం, 15 గ్రా, వెండి పుడకలు, అమ్మవారి వెండి కళలు 5 జతలు 5 తులాలూ, 1 బంగారు ముక్కు పోగు 1 గ్రా, హుండీ పగలగొట్టి సుమారు 1000 రు. మొత్తం 31 వేల రూపాయల విలువగల బంగారు, వెండి ఆభరణాలు దొంగిలించుకుపోయినారని తెలిపారు. గుడి పూజారి మునగాల సీతారాములు, వయస్సు (45) ఇచ్చిన పిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కోదాడ బస్టాండ్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా పాషా

కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ బస్టాండ్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా పాషా గెలుపొందారు. ఉపాధ్యక్షుడిగా మైబూ, కోశాధికారిగా రియాజ్, కార్యదర్శిగా బాజీ, జాయింట్ సెక్రటరీగా ఇబ్రహీం గెలుపొందారు. నూతన కార్యవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు షేక్ బషీర్ అభినందించారు.



# సాయి కుమార్ గౌడ్‌ను సన్మానించిన గ్రామ యువకులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని బోగారం గ్రామంలో ఏ ఆపద వచ్చినా నేనున్న అంటూ ముందుకు వచ్చి వారి కుటుంబ పరిస్థితులు తెలుసుకుని వారికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తున్న, ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ ను గ్రామానికి చెందిన యువకులు మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెల్లా శీను, ఎస్ కే .మోహిన్, రాపోలు శ్రీకాంత్, కడారి అభి, నేరటి స్వామి, రాపోల్ నాగరాజు, బిఎన్ యాదవ్, బైకానీ మల్లేష్, మేడి స్వామి, కొక్కుల శంకర్, మేడి నరేష్, జెల్లా శీను, మేడి స్వామి, కే.రవి, కడారి లక్ష్మణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో దండుగుల తిరుపతమ్మ మృతి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు దండుగుల శివ రంజాన్ తల్లి తిరుపతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాయకులు తిరుపతమ్మ మృత దేహాన్ని సందర్శించి మృత దేహంపై పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, గోదాసు పృథ్వీరాజ్, రామిని రమేష్, సాల్వేరు లింగం, గోదాసు భాస్కర్, బట్టే సంతోష్ కుమార్, గోదాసు శీను, భైరబోయిన రమేష్, మహమ్మద్ అజార్, మోటే మహేష్, గుంజే నాగరాజు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ బంద్ జయప్రదం చేయాలి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : కేంద్ర బిజేపి కార్పోరేట్, మతతత్వ విధానాలను దిక్కరిస్తూ ప్రతిఘటణకు పూనుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేషం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని చెర్క కే.జే భవన్ లో ఫిబ్రవరి 16న జరిగే కార్మిక సమ్మె-గ్రామీణ బంద్ గోడ పత్రికను ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సం.గడుస్తున్నారైతాంగ, కార్మిక,ప్రజల సమస్యలు పరిష్కరించ లేదన్నారు. భారత్ వెలిగి పోతూంది,అచ్చేదిన్ ఆయేగా, విశ్వ గూరూ, మేకిన్ ఇండియా అంటూ మోసపూరిత నినాధాలిచ్చినా ఏమీ ఒరగలేదన్నారు. ప్రతీ సం. రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి నేడు ఉద్యోగ కల్పనలో పూర్తి వైఫల్యం చెందిందని, అన్నారు.ఈ పరిస్థితుల్లో బిజేపి ప్రభుత్వం అవలంబించే కార్మిక, రైతాంగ,ప్రజా వ్యతిరేక విధానాలు మతతత్వ ధోరణులకు నిరసనగా ఫిబ్రవరి 16న జరుగుతున్న దేశ వ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ భారత్ బంద్ లో రైతులు,కార్మికులు,కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని. కల్లూరి మల్లేశం, మేక అశోక్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గొరిగె సోములు, జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం,గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బందెల భిక్షం,నకిరేకంటి రాము,వంగాల మారయ్య, భూడిద భిక్షం, దండిగ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ దాత బోగారం: మాజీ సర్పంచ్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని బోగారం గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం, గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేడి కృష్ణ ఆధ్వర్యంలో యువజన సంఘం కోరిక మేరకు, గ్రామ మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్ అంబేద్కర్ విగ్రహం ఇప్పియ్యడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మేడి రామలింగం.మేడి యాదయ్య, మేడి నరసింహ. ఏర్పుల కిరణ్. చింతల మల్లేశం.మేడి రవీందర్. మేడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద ఎత్తున అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తా

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగేందుకు అన్ని విధాలుగా సహకరిస్తానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని నాలుగో వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం నాలుగో వార్డు కౌన్సిలర్ సీసా విజయలక్ష్మి కృష్ణ గౌడ్ మాజీ ఎంపిటిసి సీసా కృష్ణ గౌడ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగో వార్డులో డ్రైనేజీల నిర్మాణం సిసి రోడ్ల నిర్మాణాలకు గాను మరిన్ని నిధులు కేటాయిస్తానని నాలుగవ వార్డు అభివృద్ధికి సహకరిస్తానని ఆయన అన్నారు. అనంతరం నాలుగో వార్డు కౌన్సిలర్ సీసా విజయలక్ష్మి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఇటీవల సంక్రాంతి సంబరాల సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో విజేతలకు ఆయన చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు. అనంతరం యాదగిరి పల్లి గీతా కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంగం అధ్యక్షుడు సీసా కృష్ణ గౌడ్ డైరెక్టర్లు సభ్యుల ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఘనంగా పూలమాలలు, శాలువాలతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు యాదగిరి పల్లి గీత కార్మిక సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నహీం పేరు చెప్పి మా ప్లాట్లను దౌర్జన్యంగా లాక్కున్న దయాకర్ రెడ్డి






యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ ముందు డివిఆర్ వెంచర్ బాధితుల ధర్నా కార్యక్రమం నిర్వహించారు. భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో డివిఆర్ వెంచర్ ఉన్నది. విషయం ఏమనగా మేము మొత్తం 121 మంది బాధితులం, వడపర్తి రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 503, 507, 509, 510, 521,522,523, 524, 530, 532 మొదలగు సర్వే నెంబర్‌లలో మొత్తం 14,20 ఎకరాల భూమిలో ప్లాట్ ని చేసి డి వి ఆర్ రియల్ ఎస్టేట్ కంపెనీ యజమాని వెంకటేశ్వర్లు హైదరాబాద్ నుండి వడపర్తి గ్రామ రెవెన్యూ పరిధిలో ప్లాట్లను మేము రిజిస్ట్రేషన్ చేయించుకున్నాము. భూమికి రైతుబంధు కూడా పొందుతున్నాడు, అతను దొంగ పట్టా పొందిన పాస్ బుక్ సర్వే నెంబర్ టి30050030689 మేము అతను పట్టా చేసుకున్న విషయం మాకు తెలియదు, మేము ప్లాట్ వద్దకి వెళితే అక్కడ మా ప్లాట్ యొక్క హద్దు రాళ్ళను కూల్చి, మా ప్లాట్ చూడు ఫెన్సింగ్ వేసి ఉన్నది, ప్లాట్ దగ్గరికి వెళ్ళనివ్వకుండా దయాకర్ రెడ్డి తన అనుచరులతో మా మీదికి దాడులకు దిగుతున్నాడు. నహీం పేరు చెప్పి మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. తేదీ 25-12-2024 రోజున కూడా మేము మా ప్లాట్ దగ్గరికి వెళ్ళగా మా ప్లాట్ చుట్టూ ఫెన్సింగ్ వేసి ఉన్నది. మేము అక్కడికి వెళ్లే అతనను అందుబాటులో లేదు, ఇట్టివిషయాన్ని బోనగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో, కలెక్టర్ కి డీసీపీ కి మేము ఫిర్యాదు చేయడం జరిగింది. కావున మా యందు దయ తలచి మా ప్లాట్స్‌ని మాకు ఇప్పించగలరని, దయాకర్ రెడ్డి పై గతంలో అనేక కేసులు కూడా ఉన్నాయని, చంపుతానని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, కావున అక్రమంగా పట్టా చేయించుకున్న దయాకర్ రెడ్డిని అదేవిధంగా డివిఆర్ వెంచర్ యజమాని వెంకటేశ్వరరావు మీద తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయగలరని మనవి. అదే విధంగా అతనిపై చర్యలు తీసుకొని 121 మంది బాధితులమైన మాకు న్యాయం చేయగలరని బాధితులు వేడుకున్నారు. బాధితులకు న్యాయం జరిగేంతవరకు వాళ్ళ పక్షాన పోరాడుతాం లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్ తెలిపారు.

# నీటి కోసం అల్లాడుతున్న ఎస్సీ ప్రజలు

## పట్టించుకోని పంచాయితీ పాలకవర్గం...

అనంతగిరి,మేజర్ న్యూస్:మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలోని 2వ వార్డులో ఎస్సీ వీధిలో గత 2 నెలలుగా త్రాగు నీరు రాక ఎస్సీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేసారు.మంగళవారం సమస్య తీవత్రను తెలిపేందుకు ఖాళి బిందెలతో రోడ్డెక్కి తమ నిరసన తెలిపారు.సమస్యను పంచాయితీ పాలకవర్గ ం దృష్టికి తీసుక వెళ్లిన స్పందిచటం లేదని వారు ఆరొపించారు.కోద్దిగో గోప్ప నీటిని అందించే బొరింగ్ కుడా లేకుండా చేసారని,తక్షణమే అధికారులు స్పవదించి సమస్య పరిష్కరించాలని వారు డిమాండ్ చేసారు.



# ప్రతి ఉద్యోగి విధిగా ఐ.టి.టి.డి.ఎస్. చేయించుకోవాలి

## డి.డి.ఓ లకు ఒక్క రోజు అవగాహన కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్





చివ్వెంల, మేజర్‌న్యూస్ః జిల్లాలో ఉన్న అన్ని శాఖల డి.డి.ఓ లు, సిబ్బంది విధిగా ఆదాయపు పన్ను చెల్లింపుతో పాటు టి.డి.ఎస్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కోశాధికారి రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ముందుగానే ఆదాయపపు పన్నును 12 నెలలుగా విభజించి ప్రతినెల వేతంన ద్వారా ఆదాయపు పన్ను శాఖకు చెల్లించి తదుపరి ప్రతి త్రైమాసానికి టి.డి.ఎస్. 24 క్యూ చేయించుకోవాలని, సూచించారు. ఆదాయపు పన్ను చెల్లించి టి.డి.ఎస్. చేయించుకోకపోతే రోజుకు రూ.200 చెప్పున అపరాధ రుసుముకి సంబంధించిన నోటీసులు అందుతాయని తెలిపారు. అదే విధంగా ఆన్లైన్ ద్వారానే డి.డి.ఓలు ఫామ్ 16 ఇవ్వవలసి ఉంటుందని అన్నారు. ఆదాయపు పన్ను పరిధిలో ఉన్న ప్రతి ఉద్యోగి విధిగా ఫిబ్రవరి వేతనంలో పన్ను మినహాయింపు చేసి ఆదాయపు పన్ను శాఖకు అందజేయాలని సూచించారు. తదుపరి హైదరాబాద్ నుండి వచ్చిన ఆదాయపు పన్ను విది విధానాలపై అలాగే 24 క్యూ, టి.డి.ఎస్ ట్రాన్స్ పోర్టల్ ఎలా వినియోగించాలనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సి.ఈ.ఓ సురేష్, జిల్లా ఆదాయపు పన్ను శాఖ అధికారి ప్రకాష్ శర్మ, ఏ.టి.ఓ లు అనిల్ కుమార్, శ్రీనివాస్, ఎస్.టి.ఓ.లు ఇన్స్పెక్టర్స్ వీరేందర్, కిర ణ్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జి.వి.ఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# 100 మందికి పరీక్షలు



నల్లగొండ, మేజర్‌న్యూస్ ః గుత్తా వెంక ట్‌రెడ్డి మెమోరియల్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6, తేదీలో కోయిన్ క్యాన్సర్ క్లినిక్ సౌజన్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో, రేడియేషన్ రహిత, అత్యంత గోప్యంగా, మానవ స్పర్శ లేకుండా ఉచిత ఓరల్ క్యాన్సర్, మహిళలకు బ్రెస్ట్ స్క్రీనింగ్ టెస్టులు అదే విధంగా క్లోవ్ డెంటల్ వారి సౌజన్యంతో ఉచిత దంత పరీక్షలు కూడా నిర్వహించడం జరిగింది. దాదాపు 100 మందికి పైగా ఈ అవకాశాలన్ని సద్వినియోగం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గుత్తా వెంకట్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి-అఖిల రెడ్డి ల సారధ్యంలో నిర్వహించడం జరిగింది. ఈ అవకాశాన్ని 07.02.2024(బుధవారం) నాడు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము. స్థలం:- గుత్తా సుఖేందర్ రెడ్డి క్యాంప్ కార్యాలయం, ఎన్జీ కాలనీ, డీఎస్పీ ఆఫీస్ దగ్గర, నల్లగొండ. సమయం:ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్:9542308396. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ యామ కవిత దయాకర్, ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమ వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీపీ దైద రజిత రెడ్డి, హరికృష్ణ, నాగుల వంచ వెంకటేశ్వరరావు, రంగ వెంకన్న, శిలా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు మతిస్థిమితం లేక మాట్లాడుతున్నారు

### - ప్రభుత్వవిప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : బిఆరెస్ పార్టీ నాయకులు మతిస్థిమితం లేక మాట్లాడుతున్నారని ప్రభుత్వవిప్ అలేరు ఎమ్మెల్యేబీర్ల ఐలయ్య అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ చేసిన వాక్యలను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఖండించారు. యాదగిరిగుట్టలోని తన నివాసంలో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన ఆయన రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికే సీఎం రేవంత్ పై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆరోపించారు. కాంగ్రెస్ నేతలపై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని తెలిపారు. ఎన్నికల ముందు ఓట్లు దండుకోవడానికే నాగార్జున సాగర్ వద్ద గొడవ సృష్టించారని ఆరోపించారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చిత్తుగా ఓడిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భరత్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్, హేమేందర్ గౌడ్, బిక్షపతి, నరసింహ, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# స్థానికంగా ఉండని ఎస్సీ సంక్షేమ హాస్టల్ వార్డెన్లను సస్పెండ్ చేయాలి

### బిఎస్ఎఫ్ఐ డిమాండ్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చింతపల్లి మండలం కేంద్రంలో ఉన్నటువంటి పలు విద్యాసంస్థల్లో ఎస్ఎఫ్ఐ సభ్యత కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో మాట్లాడడం జరిగినది. అనంతరం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులకు అందాల్సిన మెనూ ప్రకారమైన భోజనం అందించడంలో హాస్టల్లో వార్డెన్లు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మేనూ అమలు చేయాలని, పౌష్టిక ఆహారం పెట్టాలని, విద్యార్థులు అడిగితే విద్యార్థులను వర్కర్లు బూతు పురాణాలతో తిట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. సంక్షేమ హాస్టల్లో మౌలిక సమస్యతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులతో గురవుతున్నారు. ఈ విధంగా నెలసరి సంబంధించినటువంటి హెల్త్ చెకప్‌లు చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వీటన్నిటిని చూసి చూడనట్టు జిల్లా అధికారులు కూడా వ్యవహరించడం ఎంతవరకు సరైనదన్నారు. ఒక్కొక్క వార్డెన్‌కి మూడు నాలుగు హాస్టల్లో ఆప్ప జెప్పి జిల్లా అధికారులు చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారు తప్ప, విద్యార్థులకు న్యాయం చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే వార్డెన్లపై చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చింతపల్లి మండల కార్యదర్శి శివ, చంద్రశేఖర్, రాము, మహేష్, శ్రీను, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

### రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాదగోని రాజేష్ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : లేబర్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి అని రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాదగోని రాజేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని రత్తిపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం కార్మికశాఖ ద్వారా భవన నిర్మాణ కార్మికులకు, ఇతర రోజువారీ కూలీలు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకో వాలి కోరారు. నిర్మాణ కూలీలకు ప్రభుత్వ లేబర్ కార్డులను సద్వినియోగం చేసుకుంటే ప్రతి సంవత్సరం కార్డుదారులకు ఉచిత వైద్య రక్తపరీక్షలు ప్రభుత్వమే భరిస్తుంది అన్నారు. ప్రమాదవశాత్తూ ఎవరైనా మరణిస్తే ఐదులక్షల వరకు ప్రభుత్వమే పరిహారం చెల్లిస్తుంది అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి ధరఖాస్తు ఫారాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసినారు.

# శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం నిర్మాణం కొరకు విరాళం అందజేసిన ఎంపిటిసి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో నూతన నిర్మాణం అవుతున్న శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవస్థానానికి మంగళవారం మునుగోడు ఎంపిటిసి 1 బొడ్డు శ్రావణి నాగరాజు దంపతులు నిర్మాణం కొరకు రూ:11,516. విరాళం అందజేసినారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ శ్రీ భక్త మార్కం డేయ స్వామి త్వరలో పూర్తి అయి భక్తుల కోరికలు నెరవెర్చాలని ఆకాంక్షించారు. విరాళం అందుకున్న దేవస్థానం వారు బొడ్డు నాగరాజు శ్రావణి దంపతుల కుటుంబ శాలువాతో సన్మానించి సభ్యులకు, ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కలిగాలని ఆశీర్వదించారు.

# 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి : నగేష్

చిట్యాల, మేజర్‌న్యూస్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాంట్రాక్టు లేబర్ విధానమును అన్ని రంగాల్లో పెంచి, కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తుందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాలలో మంగళవారం నాడు స్థానిక మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గా రెడ్డిని కలిసి ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మె నోటీసును మున్సిపల్ వర్కర్స్ యూనియన్(సిఐటియు )సభ్యులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని, అందులో భాగంగానే రోజుకు ఎనిమిది గంటల పని విధానం కాకుండా తిరిగి 12 గంటల పని విధానాన్ని అమల్లోకి తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిందని, కొత్త ఉద్యోగాలకు అవకాశం లేదని విమర్శించారు. రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్(సిఐటియు)అధ్యక్షులు ఏనుగు వెంకట్ రెడ్డి, కార్యదర్శి ఆర్ నరసింహ, యూనియన్ నాయకులు జడల నరసింహ, పాల లక్ష్మయ్య, బాకీ అండాలు, మేడి శోభ, ఉప్పలపల్లి ఇందిరమ్మ, పోకల ముత్తయ్య, మేడి శేఖర్, జిట్ట మనెమ్మ, మీసాల కిషన్, ధనలక్ష్మి, అండాలు, పద్మ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానాలయంలో ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం మంగళవారం సర్వేషా మేకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ ప్రధానార్చకులు, అర్చకులు,సుమారు గంట పాటు,ప్రధాన ఆలయంలోని ఆలయ ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు చేపట్టారు. వేదపండితుల, వేద మంత్రోచ్ఛారణ చేత, సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది.లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను తెలియజేశారు. ఆలయంలో ఉదయం నిత్య కైంకర్యాలతో మొదలై రాత్రి శనోత్సవంతో ముగిశాయి.

## పూర్వగిరిలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసా గాయి. శ్రీ లక్ష్మి నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మం డపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు.పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చరమూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 17,70,079.

## మట్టిలో మాణిక్యం



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ నుండి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామానికి చెందిన తాళ్ల శ్రీను కు పీహెచ్ డీ అవార్డు దక్కింది. తెలుగు శాఖ విభాగంలో ఆచార్య ఎం. గోనానాయక్ పర్యవేక్షణలో వెనుకబడిన తరగతి వర్గానికి చెందిన "భిక్షుకుంట్ల వారి మౌఖిక సాహిత్యం-సంస్కృతి" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి గ్రంథాన్ని సమర్పించి నందుకు గాను శ్రీనుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం పిహెడ్డి పట్టా అందించింది. ఈ సందర్భంగా శ్రీనును పలు సంచార జాతికి సంబంధించిన నాయకులు, విద్యార్థి సం ఘాల మిత్రులు, వారి కుటుంబ సభ్యులు అభినందించారు.

### శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో

## హిందూ బంధువులందరూ పాల్గొనాలి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణం పాత బస్తి హనుమాన్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న అభయాంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు ఫిబ్రవరి 8 నుండి 11 వరకు జరగనున్నాయని ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు బైరగోని రాజయ్య గౌడ్ తెలిపారు. నల్గొండ పట్టణంతో పాటు పరిసర గ్రామాలలో ఉన్న హిందూ బంధువులందరూ కార్యక్రమానికి విచ్చేసి ప్రతిష్టాపన మహోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని పాతబస్తీ హనుమాన్ నగర్ లో నిర్మాణంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్గొండ పట్టణం పాతబస్తీ హనుమాన్ నగర్ లో 48 ఏళ్ల క్రితం పొట్టిగుట్టగా ఉన్న ప్రాంతంలో హనుమాన్ దేవాలయం నిర్మించాలని అప్పట్లో ఎంతోమంది సంకల్పించారని, అందుకోసం వారు ఎంతో కృషి చేశారని తెలిపారు. నాడు ప్రజల విశ్వాసాల మేరకు హనుమాన్ నగర్ ప్రాంతంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దీవెనలతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్న సందర్భంలో పాతబస్తీలోని అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో సర్వాంగ సుందరంగా దేవాలయ నిర్మాణం చేయాలని తలపెట్టామని, అది నిర్విఘ్నంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం ఒక ఎకరం 24 గుంటల భూమిని మంజూరు చేయగా, మరో ఒక ఎకరం 25 గుంటల భూమిని ప్రైవేటు వ్యక్తుల నుండి కొనుగోలు చేసి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ట్రస్ట్ పేరుతో రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం మూడు ఎకరాల తొమ్మిది గుంటల విస్తీర్ణంలో 12 వేల చదరపు అడుగులతో ఆలయ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. గర్భగుడిలో 18 అడుగుల ఏకశిలా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహంతో దేవాలయ నిర్మాణం సాగుతోందని, ఇది తెలంగాణలోనే మొట్టమొదటి దని, దక్షిణ భారత దేశంలో చూస్తే రెండవదని తెలిపారు. ఆలయ నిర్మాణం మొత్తం స్తపతులు ముత్తు కుమార్, చందూలాల్ ఆధ్వర్యంలో జరుగుతుందని వెల్లడించారు. తమిళనాడు రాష్ట్రంలోని మహాబలిపురంకు చెందిన శిల్పుల ఆధ్వర్యంలో హనుమాన్ ఏకశిలా విగ్రహం తయారు చేయించడం జరిగిందని తెలిపారు. ఆలయ నిర్మాణ కమిటీ కార్యదర్శి బండారు ప్రసాద్ మాట్లాడుతూ.. శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి గుట్టపైకి ఘాట్ రోడ్డు నిర్మాణానికి నల్గొండ మున్సిపాలిటీ నిధులు మంజూరు చేసిందని, ఇందుకు సంబంధించిన పనులు ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. అంతేకాకుండా ఆలయ ప్రాంతంలో వీధి దీపాల ఏర్పాటు, హైమాస్ట్ లైటింగ్, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. భక్తుల సహాయ సహకారాలతో 18 అడుగుల ఏకశిలా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం సిద్ధమయిందని చెప్పారు. ఫిబ్రవరి 11వ తేదీన శ్రీ సంగ్రామ్ మహారాజ్ ,శ్రీ సమర్థ రామదాసు లచే ప్రతిష్టించబడిన శ్రీ హనుమాన్ దేవస్థానం, కొండాపూర్ పీఠం వారి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు దేవులపల్లి నాగరాజు శర్మ ఆధ్వర్యంలో మద్దులూరి శ్రీనివాసశర్మ బృందం ఆధ్వర్యంలో దేవాలయంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, హిందూ బంధువులందరూ ఈ మహత్కార్యం లో భాగస్వాములు కావాలని కోరారు. ఏకశిలా హనుమాన్ విగ్రహం ఫిబ్రవరి 7వ తేదీ బుధవారం రోజు నల్గొండ పట్టణానికి చేరుకునే సందర్భంలో నగరం నలువైపుల నుండి ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగింపు జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు ,పుర ప్రముఖులు, అధికారులు, అనధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నల్గొండ పట్టణం పానగల్ రోడ్డు నుండి ఒక ఊరేగింపు, గొల్లగూడ ప్రాంతం నుండి ఒక ఊరేగింపు, దేవరకొండ రోడ్డు ప్రాంతం నుండి మరో ఊరేగింపు పెద్ద గడియారం చౌరస్తాకు చేరుకుంటాయని ,అక్కడి నుండి హనుమాన్ విగ్రహంతో కలిసి శోభాయాత్ర పాతబస్తీ వరకు వైభవోపేతంగా జరుగుతుందని తెలిపారు. ఎంతోమంది త్యాగాల ఫలితంగా పాతబస్తీ వాసుల చిరకాల వాంఛ నెరవేరుతున్న శుభ సందర్భంలో దేవాలయ నిర్మాణం కోసం ఊపిరిసలపని పోరాటం చేసిన వారిలో కొంతమంది ప్రస్తుతం భౌతికంగా లేనప్పటికీ, వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ దివ్య హనుమాన్ మందిరం నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. శాశ్వత అధ్యక్షులు వేయన పల్లి లక్ష్మణరావు, బైరవని రాజయ్య గౌరవ అధ్యక్షులు వీరెల్లి చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు, బండారు ప్రసాద్ కార్యదర్శి, గార్లపాటి వెంకటయ్య, ఇటికాల కృష్ణయ్య, కంది సూర్యనారాయణ గౌరవ సలహాదారులు, దాసోజు యాదగిరి, రేవల్లి కాశమ్మ, రావి రాల వెంకట్, నాగం వర్షిత్ రెడ్డి, నున్నరి రామిరెడ్డి, బొడ్డుపల్లి సతీష్, సిరుగుల్లా యాదగిరి, భాషాపాక హరికృష్ణ, దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### యాదాద్రి కొండపైన అధికారులతో

## రివ్యూ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి ఆలయం అభివృద్ధిలో ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులను మరికొద్ది రోజుల్లో కొండపైకి అనుమతించడం కోసం ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అలాగే యాదాద్రి కొండపైన కొబ్బరికోయలు కొట్టడం కోసం స్థలం, డార్మెంటరీ ఆల్ నిర్మాణం కోసం, ప్రజలు నీటి సదుపాయం కల్పించాలని, భక్తుల సౌకర్యార్థం మూత్రశాలల ఏర్పాటు చేయాలని సమిక్ష సమావేశంలో మాట్లాడారు. ఈ నెలలోనే ఆటోలు కొండపైకి అనుమతించాలని నిర్ణయించుకు న్నారు. అందుకు గాను కోన్నీ ఖండిషన్స్ తో సజావుగా ఆటోలు నడపాలని కృషి చేస్తున్నారు.మొదటి ఘాట్ రోడ్డులో ఆటోలు అనుమంతించాలని, ఆటోలో కేవలం డ్రైవర్‌తో పాటు ముగ్గురు మాత్రమే ప్రయాణం చేయాలని నిర్ణయించి, పాత బస్టాండ్ నుండి కొండ పైకి ఒకే రెటు నియమించాలని, ఆటోలు కొండపైకి రావాలి అంటే వారికి లైసెన్సు, ఆటోకి ఇన్సూరెన్స్, ఫిట్ నెస్ ఉండాలని సూచిస్తూ ఇవేవీ లేకుంటే కొండ పైకి ఆటోలకు అనుమతిఉ ఒడదని ఇలా పలు విషయాలు సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జండగే, డిసిపి రాజేష్ చంద్ర, అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి ఆలయ ఈవో ఎం.రామకృష్ణారావు, ఏసిపి, శివరాం రెడ్డి, ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ సేవలు మరువలేనివి

### ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ సేవలు మరువలేనివి అని ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని జక్కలవారిగూడెంలో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సర్పంచ్ జక్కల శ్రీను యాదవ్, గ్రామ పంచాయతీ పాలక వర్గం సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ మాట్లాడుతూ మండలంలో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన జక్కలవారిగూడెం మొదటి సర్పంచ్‌గా జక్కల శ్రీను యాదవ్ నిరంతరం గ్రామ అభివృద్ధి కై పాటు పడుతూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేశారన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా అధికారులు ప్రజాప్రతినిధుల సహకారంతో ఆదర్శం గ్రామంగా తీర్చిదిద్దారన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ జక్కల శ్రీను యాదవ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా గ్రామ అభివృద్ధికి తన వంతు సహయ సహకారాలు అందిస్తానని అన్నారు.అనంతరం సర్పంచ్, పాలక వర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జక్కల నరసింహ, వార్డ్ నెంబర్లు, కోఆప్షన్ నెంబర్లు గ్రామపంచాయతీ సెక్రటరీ శ్వేత, ఫీల్డ్ అసిస్టెంట్ అంగన్వాడి టీచర్ నాగలక్ష్మి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పై మాట్లాడే అర్హత బాల్క సుమన్‌కు లేదు



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాట్లాడే అర్హత చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కు లేదని అంతేకాకుండా సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉండి చెన్నూరు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి పై ఆరోపణలు చేస్తూ నీ స్థాయి తగ్గట్టు మాట్లాడకుండా నీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అదేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో మీరు చేసిన అవినీతి ప్రజలకు తెలుసని ఇంకొకసారి సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేస్తే నిన్ను తరిమికొడతామని హెచ్చరించారు మీరు ఎన్ని చెప్పినా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చి తీరుతుందని అన్నారు.

**తుంగతుర్తి :** ముఖ్యమంత్రి మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ శాసనసభ్యులు



బాల్క సుమన్ మీద తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, తెలంగాణ యువజన కాంగ్రెస్ స్టేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మీద చేసినటువంటి అహంకారపూరిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకొని యావత్ తెలంగాణ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణ నిరుద్యోగ పక్షాన ఏనాడు మాట్లాడని ఈ బానిస బాల్క సుమన్ నేడు రేవంత్ రెడ్డిని పట్టుకుని ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సబబు కాదని ఇలాంటి వ్యాఖ్యలతో రాజకీయం చేస్తే ఎక్కడ దొరికితే అక్కడ అడ్డుకోవడం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, పెండెం రామ్మూర్తి, మండల వైస్ ప్రెసిడెంట్ బి ఎన్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, ఉప్పుల రాంబాబు, మాచర్ల అనిల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకరయ్య, తడక మల్ల పరశురాములు, సుధాకర్, మైనార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్, ఎస్కే హస్సేన్, అక్కినపల్లి రాములు, ఉప్పుల రామన్న, మడి పెద్ది నవీన్, బొల్లం సైదులు,ఎండి సిద్దిక్, తడక మల్ల నాగరాజు పాల్గొన్నారు.

**మునుగోడు :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల సోమవారం



చెన్నూరు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్ బోయపర్తి ప్రసాద్ అద్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చిత్ర పటానికి చెప్పుల దండ వేసి ఊరేగించి దిష్టిబొమ్మని దహనం చేసినారు. ఈ సందర్భంగా బోయపర్తి ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకొక తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నక్క వెంకన్న యాదవ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాలకూరి మహేష్, గౌడ్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శి కాటం వెంకన్న, మండలం నాయకులు ఉప్పునూతల భాస్కర్, చేపూరి రవీందర్, సింగబోయిన నరసింహ, జాల రాజశేఖర్, ఆవుల సంపత్ యాదవ్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్ట పవన్, కొమనబోయిన నవీన్, నకరకంటి శివాజీ, బోయపర్తి సుమన్, కొంకరాజు తదితరులు పాల్గొన్నారు.



**వలిగొండ :** చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పూసుకూరి లింగస్వామి మండిపడ్డారు. బాల్క సుమన్ వ్యవహార శైలిపై లింగస్వామి తీవ్రంగా స్పందించారు. బిఆర్ఎస్ నేతల మాటలు తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఆయన చెప్పారు. ప్రజాస్వామ్యంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మనిషిలాగ మాట్లాడుతూ బ్రతకాలని సూచించారు. బాల్క సుమన్ ఇంకోసారి వింత జంతువు లాగా ప్రవర్తించి అడ్డగోలుగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అసభ్యంగా మాట్లాడే బాల్క సుమన్ లాంటి నేతలకు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే బాల్క సుమన్ ముఖ్యమంత్రికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**భూదాన్‌పోచంపల్లి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చెన్నూరు



మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వాఖ్యాలను ఖండిస్తూ మంగళవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సీత సుధాకర్ మాట్లాడుతూ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేతులు కట్టుకొని కుర్చోరని, బిఆర్‌యస్ ఓటమిని తట్టుకోలేక ఇలాంటి వ్యాఖ్యలను చేస్తున్నారని రేవంత్ రెడ్డి పైన చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని లేనిచో తీవ్ర పరిణామాలు వుంటాయి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి జినుకల జయసూర్య, ఆర్‌జిపిఆర్ఎస్ జిల్లా కన్వీనర్ గుణిగంటి రమేష్, గునిగంటి వెంకటేష్, కుక్క కుమార్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు గ్యార సందీప్, కార్యదర్శి చేరాల సుధీర్, జిల్లా కార్యదర్శి జింకల కుమార్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు కుక్క అరుణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ముప్పిడి శ్రీనివాస్, కీర్తి సంజీవ, చేన్న బత్తిని బుద్ద యాదగిరి, అంకం సాయి, ఆడెపు అరవింద్, పెంట నవీన్, చేరాల మహేందర్, నరేశ్, కస్తూరి భాస్కర్, సీత భాను, నాగరాజు, రాము, విజయ్ పాల్గొన్నారు.

**నూతనకల్ :** తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు





చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మంగళవారం పిటిషన్ ఇవ్వడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ మంచిర్యాల నియోజకవర్గ మీటింగ్‌లో బాల్క సుమన్ అనే వ్యక్తి తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని చెప్పుతో కొడుతా అని అసభ్య పదజాలంతో దూషించి తెలంగాణ రాష్ట్రంలోని మెజార్టీ ప్రజల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ రాష్ట్రంలోని శాంతి భద్రతలను విచ్చిన్నం చేసే విధంగా వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ పైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి గూగులోత్ కృష్ణ నాయక్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తొనుకునూరి సైదులు గౌడ్, భద్రాచలం, జటంగి గణేష్ యాదవ్, కందుకూరి శ్రీకాంత్, పాల్వాయి నాగరాజు, ఇరుగు కిరణ్, కోరివి గంగయ్య, సాబాది వాసుదేవరెడ్డి, కొంగల నరేష్, అనంతుల మహేష్, దేవరకొండ సాయి, నకిరేకంటి వీరబాబు, కొంద్ర సందీప్, లక్ష్మీ కాంత్, నాగేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** దేవరకొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర



హరికృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నిన్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వాఖ్యాలను వెంటనే వెన్నకి తీసుకోని, ముఖ్యమంత్రికి బహిరంగ క్షమాపణ చెప్పాలని యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు రాజ రమేష్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్ లు డిమాండ్ చేశారు, మంగళవారం మాల్ పట్టణంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగరాజు యాదవ్, దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నేతలు, రహిమ్.శేఖర్ గౌడ్ ఎరుకల అశోక్ గౌడ్, మాల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖలీల్ బేగ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడకంటి శివ గౌడ్, ఇమ్రాన్, సాయి రాథోడ్, మొగుతల మహేష్. అజార్, తరుణ్, అన్వర్, ఎన్ఎస్‌యుఐ మణి, ఏలూరి సాయి, బోయపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మంచిర్యాల జిల్లా





బిఆర్ఎస్ సమావేశంలో అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ పై కేసు నమోదు చేయాలని కోరుతూ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, అంబేద్కర్ చౌరస్తాలో సుమన్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లా రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు మందుల సురేష్, కారుపోతుల వెంకన్న, పట్టణ అధ్యక్షుడు కొణతం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**నాగారం :** సీఎం రేవంత్ రెడ్డి పై చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అలియాస్ బానిస సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యల మంగళవారం పట్ల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కొండం మల్లేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న ముఖ్యమంత్రిపై బాల్క సుమన్ కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదని మండిపడ్డారు. ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడితే మంచిదని, రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ధ్వజమెత్తారు. చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో ప్రజా క్షేత్రంలో తిరగనియ్యమని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# కొండపైన వర్తక సంఘం అధ్యక్షునిగా గడ్డమీది మాధవులు ఏకగ్రీవం ఎన్నిక







యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం కొండపైన వర్తక సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొండపైన వర్తక సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొండపైన వర్తక సంఘం నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా కొన్నే రమేష్, అధ్యక్షులుగా గడ్డమీది మాధవులు, ప్రధాన కార్యదర్శి ఆకుల నర్సింగరావు, ఉపాధ్యక్షులు కీసర బాలరాజ్, వడ్లోజు వెంకటేష్, గుజ్జ శ్రీను, కోశాధికారిగా గుండ్లపల్లి నరసింహ, సహాయ కార్యదర్శిలు గడ్డమీది రాజు, కన్నాయి సుగుణమ్మ, కార్యవర్గ సభ్యులు కల్వకుంట్ల శేఖర్, సిహెచ్ సంతోష్ రెడ్డి, నల్ల వెంకటరెడ్డి, జెల్లా భానుచందర్, పబ్బ రామకృష్ణ, బెజగం శివకుమార్, సిల్వేరు కిషోర్, యేలకంటి మోహన్, బైరగాని ప్రవీణ్, గడ్డమీది దామోదర్,గొర్ల నవీన్ కుమార్, ఇందిరా, గౌరవ సలహాదారులు తడ్క వెంకటేష్, కైరం కొండ నవీన్ పై సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గడ్డమీది మాధవులు మాట్లాడుతూ.గత 50 సంవత్సరాలు నుండి కొండపైన వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాము.కొండపైకి చేరుకున్న భక్తులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా, దేవస్థానంకు ఆటంకం కలిగించకుండా వ్యాపారం కొనసాగిస్తున్నాము. ఆలయ అభివృద్ధిలో సహకరిస్తూ ఉమ్మడిగా వ్యాపారం చేస్తున్నాం. కొండపైన వర్థక సంఘం వ్యాపారస్తుల సమస్యలను త్వరగా పరిష్కరించి సంఘముకు ముందుండి నడిపిస్తానని తెలిపారు.

# అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేసి ఎమ్మెల్యే



దేవరకొండ, మేజర్‌న్యూస్ః దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 85 లక్షల నిధులతో అదనపు తరగతి గతులు, సైన్స్ ప్రయోగశాలలకు శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యను భ్రష్టు పట్టించిందని గ్రామాలలో పేద విద్యార్థులు చదువులకు దూరమయ్యారని, గ్రామాలలో, తండాలలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక చాలా మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యారని అన్నారు. ఎన్నో ఇబ్బందులు పడుకుంటూ, పట్టణాలకు పోయి చదువుకోవాలంటే తల్లిదండ్రులు అప్పుచేసి ప్రైవేట్ స్కూళ్లకు పంపించేవారని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని మంచి భోజన వసతి సౌకర్యాలు విద్యార్థులకు అందిస్తామని, ముఖ్యంగా అమ్మాయిలు విద్యలో రాణించాలని, తల్లి దండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఏ అవసరాలు కావాలన్నా ఉపాధ్యాయులకు, అధికారులకు చెప్పిన వెంటనే చందంపేట మండలంలోని జాల నరసింహారెడ్డి అందుబాటులో ఉండి ప్రతి సమస్య తీర్చుతాడని త్వరలో మీకు మిషన్లు కూడా అందజేస్తాడని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఆటపాటల్లోను చదువుల్లోనూ రాణించాలని భవిష్యత్తులో మీ లక్ష్యాలను చేరుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ పిఎసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, ఎంపీపీ పార్వతి చందు నాయక్, జెడ్పిటీసీ బుజ్జి లచ్చిరామ్ నాయక్, సిరాజ్ ఖాన్, పున్న వెంకటేశ్వర్లు, ముక్కామల వెంకటయ్య, ఎంపిటిసి మల్లయ్య, కో నెంబర్ సాదిక్, మహా లక్ష్మయ్య, బానోజీ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్య చర్యలు

**- అనుమతి లేనిది ర్యాలీలు, సభలు జరపకూడదు**

**- ముందు జాగ్రత్తలు పాటించాలి.**

**- సీఐ ధనుంజయ గౌడ్, ఎస్ఐ వీరబాబు**





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు కానీ, సభలు కానీ, సమావేశాలు కానీ నిర్వహించ కూడదని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకోబడును అని కొండమల్లేపల్లి సర్కిల్ సీఐ ధనుంజయ గౌడ్, కొండమల్లేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ వీరబాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఇక ముందు వచ్చే వేసవికాలంలో ఎలాంటి దొంగతనాలు కానీ జరగకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఊర్లోకి వెళ్లేటప్పుడు ఇంట్లో ఉన్న నగదు గాని, నగలు కానీ బ్యాంకు లాకర్లో భద్రపరచు కోవాలని, పోలీస్ స్టేషన్లో కానీ, ఇంటి పక్క వారి కానీ సమాచారం ఇచ్చి వెళ్లాలని సూచించారు. ఈ నెల రోజులపాటు 30 పోలీస్ యాక్ట్ -1861 అమలులో ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా రోడ్లపై చైన్ స్నాచింగ్‌లు జరగకుండా ముందు జాగ్రత్తలు చూసుకోవాలని తెలిపారు. పట్టణాలలో రోడ్డు పై నిబంధనలు కూడా వాహనదారులు పాటించాలని సూచించారు.

# నీటి సమస్యలను తీర్చిన గౌని రాజారమేష్ యాదవ్



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీ పరిధిలోనీ 6వ వార్డులో వున్నటువంటి హాలియా మెయిన్ గెట్‌వాల్ బద్ధగించడంతో గత ఐదు రోజులుగా స్థానిక ప్రజలకు నీటి సమస్యతో బాధపడుతున్నారు అని తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలియజేసి, మున్సిపాలిటీ సిబ్బంది సహాయంతో ప్రజలకు ట్యంకర్ల ద్వారా నీటి సమస్యను పరిష్కరించిన స్థానిక ఆరవ వార్డు కౌన్సిలర్ గౌనీ సుధారాణి రాజరమేష్ యాదవ్. ఈ సందర్భంగా రాజారమేష్ యాదవ్ మాట్లాడుతూ ఈ నీటి సమస్య హాలియ మున్సిపాలిటీలో ఎక్కడ ఉన్నా గాని ట్యాంకర్ ద్వారా నీటిని స్థానిక ప్రజలకు అందించాలని. మున్సిపల్ అధికారులను కోరడం జరిగింది. అంతేకాకుండా గేట్ వల్వ్ త్వరగా మరమ్మతులు చేయించి ప్రజలకు నీటి సమస్య రాకుండా చూడాలని మున్సిపల్ అధికారులకు తెలియజేయడం జరిగింది. అదే విధంగా మున్సిపాలిటీలో దోమలు బెడద విపరీతంగా ఉంది. ఈ సమస్యను కూడా పరిష్కరించే విధంగా కృషి చేయాలని అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రమైన భూదాన్‌పోచంపల్లిని సుందరీకరణంగా తీర్చిదిద్దుతా

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదానోద్యమానికి నాంది పలికి, చేనేతకు ప్రపంచ ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రమైన భూదాన్‌పోచంపల్లిని అత్యంత సుందరీ కరణంగా తీర్చిదిద్దుతానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని స్థానిక టూరిజం పార్కులో మున్సిపాలిటీ, మండల అభివృద్ధి రివ్యూ మీటింగ్‌ని అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కేంద్రంలోని పలు సమస్యలను అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీలోని పెద్ద చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భూదాన్‌పోచంపల్లి పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి వదిలేసారని అని అన్నారు. పోచంపల్లి ని వరల్డ్ బెస్ట్ టూరిజం విలేజ్‌గా ప్రకటించడంతో పోచంపల్లిని మరింత పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తామన్నారు. పెద్ద చెరువు ను మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్ది అందులో మధ్యలో ప్రముఖుల విగ్రహాలను ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు.అలాగే భూదాన్ పోచంపల్లికి ఇతర రాష్ట్రాల నుండి ఇతర దేశాల నుండి చీరలకు కొనుగోలుకు పర్యాటకులు వస్తుంటారని కానీ ఇక్కడ వసతుల లేమితో పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వ పరంగా అన్ని వసతులు ఏర్పాటు చేసి పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందేలా చేస్తాం అని తెలిపారు. మున్సిపాలిటీ కేంద్రంలో మండల వ్యాప్తంగా సిసి రోడ్లు, అండర్ డ్రైనేజ్ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, తహసిల్దార్ వీరబాయి, ఎంపీడీవో బాలశంకర్, పబ్లిక్ హెల్త్ డి.మనోహరి, హెచ్‌ఎండిఏ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అఫ్రోస్, వీఆర్ఏఐ వెంకటేష్, ఇరిగేషన్ డిఈ అభిషేక్ సాయి, అధికారులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న రిటైర్డ్ హెచ్‌ఎం శెట్టి వెంకటేశ్వర్లు



కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడలో ఉంటున్న రిటైర్డ్ హెచ్‌ఎం శెట్టి వెంకటేశ్వర్లు నిజాయితీ చాటుకున్నారు. రోశమ్మ వీధిలో తనకు దొరికిన పర్సును పోలీస్ స్టేషన్‌లో అప్పగించాడు. పర్సులో ఉన్న సెల్ నెంబర్ ఆధారంగా బాధితుడికి ఫోన్ చేశారు. ఒరిస్సా నుంచి జీవనోపాధి నిమిత్తం కోదాడకు వచ్చిన పర్సు పోగొట్టుకున్న ఆరిఫ్‌కు డీఎస్పీ సమక్షంలో పర్సు అందజేశారు. ఆరిఫ్ పోలీసులతో పాటు శెట్టి వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు.